


**సిపిఐ శతజయంతి ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 03 జనవరి , 2026 | పేజీలు : 08


# చిన్నప్పటినుండే సాంకేతిక విజ్ఞానంపై అవగాహన

### జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన,ఇన్‌స్పైర్ అవార్డ్స్‌ను ప్రారంభించిన నల్లగొండ జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** పరిశీలన ద్వారా విషయాన్ని అవగాహన చేసుకొని సమస్యను పరిష్కరించేందుకు విద్యార్థులు ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.శుక్రవారం ఆయన జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తో కలిసి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన,ఇన్‌స్పైర్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో చక్రము,విద్యుత్,ఇంటర్నెట్,మొబైల్ ఫోన్ వంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలు శాస్త్ర,సాంకేతిక విజ్ఞానం వల్ల ఆవిర్భవించాయని అన్నారు.ఒక అంశంపై పరిశీలన ద్వారా అవగాహన కలుగుతుందని, సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని,ఆ విధంగా విద్యార్థులు చిన్నప్పటినుండే ప్రతి అంశాన్ని పరిశీలించాలని అన్నారు. జిల్లా కేంద్రంలోని నిర్వహిస్తున్న రెండు రోజుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారు 284 ప్రదర్శనలు ప్రదర్శిస్తుండగా,ఈ ప్రదర్శనలో పాల్గొంటున్న విద్యార్థులతో పాటు, ఇతర విద్యార్థులు సైతం అన్ని ప్రదర్శనలను బాగా పరిశీలించాలని కోరారు.జిల్లా స్థాయిలో ప్రదర్శించిన సైన్స్ ప్రదర్శనలు జాతీయ స్థాయిలో కనీసం 10 నుండి 15 వరకు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ తరగతి గదిలో విన్న అంశాలను ప్రయోగాత్మకంగా అమలు చేయడంలో వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులకు ఒక మంచి అవకాశం అని అన్నారు. జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి,జిల్లా సైన్స్ అధికారిలక్ష్మీపతి తదితరులు ఉన్నారు.

# పరిశ్రమల కాలుష్యంతో ముప్పు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** పరిశ్రమల నుంచి వెలుబడుతున్న కాలుష్య కారకాలు పర్యావరణంతో పాటు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం శాసనమండలిలో లేవనెత్తారు. పరిశ్రమల నుంచి వెలువడే విషవాయువులు, వ్యర్థ జలాలు, వ్యర్థాలు వల్ల గాలి నీరు నేల కాలుష్యానికి గురవుతున్నాయని, వీటివల్ల విడుదలయ్యే కార్బన్ మోనాక్సైడ్ సల్ఫర్ డయాక్సైడ్ వంటి రసాయనాలతో శ్వాస కోస వ్యాధులకు కారణమవుతున్నాయని ఆయన ప్రశ్నించారు. నియంత్రణ మండలి నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని అమలులో నిర్లక్ష్య కారణంగా సమస్య మరింత తీవ్రతం అవుతుందని మండిపడ్డారు.

# 31 వరకు 30 పోలీస్ యాక్ట్


**ప్రజాపక్షం/సూర్యాపేట :** శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఈనెల 31వ తేది వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్‌పి కె నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని సూచించారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారితీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడుతాయని హెచ్చరించారు.

# ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలను కలెక్టర్ హనుమంత రావు తెలియజేశారు. శుక్రవారం ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం అయిన సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు, వారి సిబ్బంది కలెక్టర్‌ని కలిసి పేద విద్యార్థులకు అవసరమగు బుక్స్, పెన్, దుప్పట్లు వంటి వస్తువులను కలెక్టర్‌కి అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తోడ్పాటు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.




# వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కల్యాణోత్సవం



**ప్రజాపక్షం/యాదాద్రి :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామికి సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి దివ్య దేవస్థానంలో గత 12 రోజులుగా జరుగుతున్నటువంటి విశేష అధ్యయనోత్సవాల్లో భాగంగా 13వ పురస్కరించుకొని ఎంతో వైభవంగా ప్రాతఃకాలంలో నమ్మాల్వార్ల అభిషేకం సంపూర్ణం చేసుకొని ఉదయం 10:30లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి , సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# సాగర్‌ను కమ్మేసిన పొగమంచు



**ప్రజాపక్షం/నందికొండ :** నాగార్జునసాగర్ పట్టణాన్నిశుక్రవారం ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది.ఉదయం 6:30వరకు సాధారణంగానే ఉన్న వాతావరణం ఆతరువాత ఒక్కసారిగా మారిపోయింది. అనూహ్యంగా దట్టమైన పొగమంచు కమ్మేయడంతో పట్టణం మొత్తం మసకబారిన దృశ్యం కనిపించింది కాలనీల్లోని ప్రతి వీధి పొగమంచుతో నిండిపోయి, ఎదురెదురుగా ఉన్న ఇళ్లు స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ప్రధాన రహదారులు, కాలనీ అంతర్గత రోడ్లపై దృశ్యమానత తీవ్రంగా తగ్గడంతో వాహనదారులు పాదా చారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రెడ్ క్రాస్ అధ్యక్షులు బడుగు చంద్రశేఖర్ ను జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి శుక్రవారం కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలలో రెడ్ క్రాస్ చేస్తున్న సేవా కార్యక్రమాలను బ్లడ్ సెంటర్ వివరాలను తెలుసుకొని మరింతగా జిల్లా ప్రజలకు సామాజిక సేవలు,ఆపదలో రోగులకు రక్తం సకాలంలో అందించాలని తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. చైర్మన్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడపగలరని ఆశాభావం వ్యక్తం చేస్తూ రెడ్ క్రాస్ సేవలను కలెక్టర్ సూచనల సలహాలతో విస్తృతం చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నల్లగొండ క్లబ్ సెక్రెటరీ చల్ల రమణ,మిరియాల యాదగిరి ఉన్నారు.

# ఆటో బోల్తా వ్యవసాయ కూలీ మృతి

**ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్లచెరువు) :** మేళ్లచెరువు మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఓ మహిళా కూలీ ప్రాణాలు కోల్పోయింది. గణపవరం గ్రామానికి చెందిన కొందరు కూలీలు పనుల నిమిత్తం ఆటోలో బయలుదేరారు. మేళ్లచెరువు గ్రామంలోని బంకు వద్దరు రాగానే ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఒక మహిళా కూలీ అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించి ధర్యాప్తు చేస్తున్నారు.



## మధ్యాహ్నం భోజనం ప్రారంభం

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డులోని ప్రాథమిక పాఠశాలలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మధ్యాహ్న భోజనం ప్రారంభం చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం భోజనం పిల్లలకు వండి పెట్టి ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా సౌకర్యం కల్పించాలని కోరారు. పిల్లల తల్లిదండ్రులు నెలకు ఒకసారైనా పాఠశాలకు వెళ్ళి సదుపాయాలు సమీక్ష చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడి లింగయ్య, రాఘవాపురం సర్పంచ్ మద్ది మంజుల భాస్కర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ బోల్తా



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో నీటి ట్యాంకర్ సహాయంతో గ్రామపంచాయతీ కార్మికులు మొక్కలకు నీళ్లు కొట్టేందుకు ట్యాంకర్‌ను నింపుకొని వెళ్తుండగా ప్రమాదవశాత్తు బోల్తా పడి పంచాయతీ కార్మికులు గాయాలపాలయ్యారు. వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో సర్పంచ్ బీరయ్య ఆసుపత్రికి వెళ్లి పంచాయతీ కార్మికులను పరామర్శించి పరిస్థితిని తెలుసుకున్నారు.

## మోటకొండూర్ సర్పంచ్‌ను సన్మానించిన వైద్య సిబ్బంది

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యాదాద్రి జిల్లా మోటకొండూర్‌లో డ్రైడే ఫ్రైడేలో భాగంగా సర్పంచ్ భూమండ్ల జెయమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యులు జూకంటి మధు, ఆలేటి ఉమేష్, గ్రామ సెక్రెటరీ సంతోష్‌లు గ్రామంలోని పలు వీదులను సందర్శించి పిహెచ్‌సిని సందర్శించారు. పిహెచ్‌సిలో కావాల్సిన వసతుల గూర్చి డాక్టర్ విజయ్‌ను అడిగి తెలుసుకున్నారు. మెయిన్ రోడ్ నుంచి పిహెచ్‌సి వరకు సిసి రోడ్డు, నైట్ వాచ్మెన్ అవసరం ఉందని తెలుపగా తన వంతు ప్రయత్నం చేస్తానని, పేషంట్లకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని డాక్టర్ విజయ్‌ను, వైద్య సిబ్బందిని కోరారు. అనంతరం నూతన సర్పంచ్‌ను పిహెచ్‌సి సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, హెచ్ఈఓ నరసింహ, నర్సింగ్ ఆఫీసర్ కవిత, ఎల్టి సురేష్, ఎల్డిసి సందీప్, ఆశా కార్యకర్తలు కవిత, జ్యోతి, ఐలమ్మ, మహాలక్ష్మి ఆయా జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## షూటింగ్ బాల్‌లో సహస్ర ప్రతిభ

**ప్రజాపక్షం/చిట్యాల:** రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో చక్కటి ప్రతిభ చూపి నల్లగొండ జిల్లాను విజేతగా నిలపడంలో భాగస్వామ్యమైంది చిట్యాలకు చెందిన కొత్తపల్లి సహస్ర. స్థానిక గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సహస్ర డిసెంబర్ 30, 31 జనవరి 1న వరంగల్ జిల్లాలోని పర్వతగిరిలో జరిగిన 44వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో నల్లగొండ జిల్లా జట్టు సభ్యురాలిగా పాల్గొని జిల్లాను మొదటి స్థానంలో నిలిచి ఉత్తమ క్రీడాకారిణిగా ఎన్నికైంది. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏఓ పోలా



గోవర్ధన్, క్రీడా ఉపాధ్యాయుడు గంగాపురం రాములు సహస్రను అభినందించి భవిష్యత్తులో మంచి క్రీడాకారిణిగా ఎదగాలని సూచించారు.

## గణిత ప్రతిభా పాఠవ పరీక్షలో యాద్గార్‌పల్లి విద్యార్థులు ప్రతిభ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దశరథ మెమోరియల్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవల తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పాఠవ పరీక్షలో మండలంలోని యాద్గార్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ చాటినట్లు ఎంఈవో బాలునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిభ చాటిన విద్యార్థులు జానపాటి శ్రీజ, నక్క నవీన్‌కుమార్‌లను అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారని అన్నారు. గణిత ప్రతిభా పరీక్షలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను బయటకు వెలికి తీయడమే కాకుండా పోటీ పరీక్షలకు సిద్ధం చేయడానికి ఉపయోగపడుతాయన్నారు. ఉపాధ్యాయులు శ్రీశైలం, శేఖర్‌రెడ్డి, వెంకట మహేశ్వర్, విజయ, సైదాచారి, శ్రీశైలం, శేఖర్‌రెడ్డి, జాకీర్ హుస్సేన్, ప్రశాంతి, రాము, వెంకటరత్నం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొట్టే విధంగా కేంద్రం విధానాలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదల కడుపు కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాది హామి పథకాన్ని నీరు గార్చేందుకు వీబీజీ రాంజీ పథకం తీసుకొచ్చారని ఆరోపించా. ఉపాది హామి చట్టాన్ని కాపాడుకోవాలని, విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, ముప్పా రామారావు, వీరేపల్లి వెంకటేశ్వర్లు,



ముదిరెడ్డి నర్సిరెడ్డి, జె.రాజు, వస్కుల మట్టయ్య, మల్లు గౌతంరెడ్డి, రవినాయక్, అంజయ్య, చాంద్ పాషా, సీతారాములు, తిరుపతి రామ్మూర్తి, కోడిరెక్క మల్లయ్య, ఆయా పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అత్యధునిక క్షయ నిర్ధారణ ఇంటలిజెన్స్ చెస్ట్ ఎక్స్రే మిషన్ ప్రారంభం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు ఏఆర్‌టీ సెంటర్,జిల్లా క్షయ నివారణ,నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి వ్యాధిగ్రస్థులకు క్షయ నిర్ధారణ చేయడం కొసం అత్యధునిక డిజిటల్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ చెస్ట్ మిషన్ ను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జి.నర్సింహా రావు నేత,డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.నర్సింహా రావు నేత మాట్లాడుతూ ఏఆర్‌టి మందులు వాడే వాళ్ళు తప్పకుండా క్షయ నిర్ధారణ కోసం ఎక్సరేను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌టి మెడికల్ ఆఫీసర్స్,ఐసిటిసి సూపరవైసర్ సంపతయ్య,ఏఆర్‌టి సిబ్బంది,టీబీ సిబ్బంది,ఆర్‌ఎంఓలు,వివిధ స్వచ్ఛంద సంస్థ ల బాధ్యులు,హెచ్ఐవి బాధితులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి రఘువీర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నలగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ ఎస్‌సిసెల్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నే త ముఖ్యఅతిథిగా హాజరై మదర్ థేరిస్సా నిర్మల్ హృదయ్ చారిటబుల్ ట్రస్ట్ లో వృద్ధులకు కావలసిన నిత్యవసర వస్తువులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చారిటబుల్ సభ్యులు మానసిక వికలాంగుల మధ్య కేక్ కటింగ్ చేసి ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయ



కులు కన్నారావు ,కిన్నెర శీను, అంబటి సోమన్న, ఎండి ముంతాజ్ అలీ, సుధాకర్ చింతమల్ల,వెంకటయ్య జిల్లా వెంకటేశ్వర్లు, రాంబాబు నాయుడు, జిల్లాపల్లి పరమేష్,గౌతమ్,రాజేందర్రెడ్డి,లింగయ్య, పుట్టా వెంకన్న గౌడ్,దయాకర్ గౌడ్ పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం అకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని పొనుగోడు గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును గ్రామ సర్పంచ్ కటికం వేణు అకస్మికంగా పరిశీలించారు. పాఠశాలల్లోని వంటశాలలు, భోజన నాణ్యత, పరిశుభ్రత పరిస్థితులను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించిన మధ్యాహ్న భోజనాన్ని దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు వంటశాలలను పరిశుభ్రంగా ఉంచాలని, వంట సామాగరిని శుభ్రంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ లు నేలపట్ల వెంకటేశ్వర్లు, చామకూరి గురుస్వామి, కోడి మల్లయ్య, సుధాకర్, అంజి, పొలంపల్లి సైదులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రధాత హరేందర్‌సింగ్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యువతకు స్ఫూర్తి ప్రధాత రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ మాజీ ఈసీ మెంబర్ హరేందర్‌సింగ్ అని జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని నేతాజి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు హరేందర్ ఆర్థిక సహకారంతో పరీక్షా ప్యాడ్‌లు,పెన్నులు, స్టేషనరీ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, పబ్లిక్ పరీక్షలు ఆసన్నమవుతున్నందున నేపథ్యంలో విద్యార్థులందరు ప్రణాళికబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కాటం

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సర్పంచ్‌ల ఫోరం మండల శాఖ సమావేశంలో సర్పంచ్‌లు అతనిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తాళ్ళవెల్లంల సర్పంచ్ జోగు సురేష్, ప్రధాన కార్యదర్శిగా ఆవుల సునిత(సుంకెనపల్లి), సహాయ కార్యదర్శిగా మిర్యాల వెంకటేశం(నేరడ), కోశాధికారిగా మహిపాల్‌రెడ్డి(వనిపాకల)లు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు, నర్రా మోహన్‌రెడ్డి, మండల, పట్టణ శాఖ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మా, జడల చిన్నమల్లయ్య తదతరులు అభినందనలు తెలియజేశారు. సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి వెంకటేశం కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.





## ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : బాబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ కాలనీలో వేముల సాలమ్మ (వేముల ముత్తయ్య తల్లి) మృతిచెందగా బాబీ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ కూరెళ్ల అనిత 12వ వార్డు మెంబర్ కూరెళ్ళ అనిల్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఉగ్గే నరేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశం పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధానం కోసం బోరు



ప్రజాపక్షం/మోటకొండూర్ : యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడలో అయ్యప్ప స్వాముల సన్నిధానం వద్ద నీటి సౌకర్యం కోసం చాడ గ్రామానికి చెందిన దొంతి నరసింహ సొంత నిధులతో బోరు వేయించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు నీటి సౌకర్యం కోసం ఇబ్బంది లేకుండా ఉండాలని మా నాన్న ముత్యాలు జ్ఞాపకార్థం బోరు వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాడ సర్పంచ్ ఆకుల శ్రీను, చాడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతి శ్రీనివాస్, ముత్తి రెడ్డి గూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోరుక ఎల్లేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : గ్రామపంచాయతీలో ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో పారిశుద్ధ్య వారోత్సవాల సందర్భంగా సర్పంచ్ ముత్యాల అంజయ్య మాట్లాడుతూ ప్రతినెల నీటి ట్యాంకులను పూర్తిస్థాయిలో పరిశుభ్రం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ఓవర్ ట్యాంకులు సంపులు పైప్ లైన్లు క్రమం తప్పకుండా శుభ్ర పరచడం ద్వారా నీటి కాలుష్యం నివారించవచ్చని, ట్యాంకులో శుభ్రతతో బ్లీచింగ్ పౌడర్ వినియోగం నీటి నాణ్యత ఉంటుందని అన్నారు. పరిశుభ్రతకు గ్రామస్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమర్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# 4న పోటు ప్రసాద్ సంతాప సభ



ప్రజాపక్షం/గరిడేపల్లి: ఈనెల 4న రంగాపురంలో జరిగే సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పోటు ప్రసాద్ సంతాప సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో అమరజీవి కామ్రేడ్ పోటు ప్రసాద్ సంతాప సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంతాప సభకు సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ హాజరై స్మారక స్థూపాన్ని ఆవిష్కరిస్తారని, మరో ముఖ్య అతిథి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు పాల్గొంటారని, సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, సిపిఎం, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు హాజరై తమ సంతాప సందేశాలను ఇస్తారని అన్నారు. ఈ సంతాప సభకు మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, సహాయ కార్యదర్శి పోటు పూర్ణచందర్ రావు, పోటు కృష్ణబాబు, పోటు చంటిబాబు, తిరమగళ్ల కిరణ్, అనిల్‌కుమార్, రాజశేఖర్, కట్ట అశోక్, నల్లగొండ ముత్తయ్య, దార రాయప్ప, శ్రీపాటి ముత్తయ్య పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి సరికొత్తగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ప్రతి విద్యార్థి తమ విద్యా దశలోనే సరికొత్తగా ఒక ఉన్నతమైన జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఆయన పాల్గొని కేక్ కట్ చేసి, విద్యార్థులకు అధ్యాపక బృందానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం పట్టాలు పొందడమే విద్య ఉద్దేశ్యం కాదని, విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దడమే విద్య ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రాంగణమంతా విద్యార్థుల కేరింతలతో కోలాహలంగా మారింది. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది మిఠాయిలు పంచుకొని, శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

# రోడ్డు రిపేరు పనులు వెంటనే చేపట్టాలి



ప్రజాపక్షం/తుంగతుర్తి : రోడ్డు రిపేరు పనులు వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రోడ్డు రిపేరు పూర్తి చేయాలని నిరసన తెలిపి మాట్లాడారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి గాంధీ విగ్రహం నుండి కోర్టు వరకు గుంటలు పడ్డాయనే పేరుతో గత మూడు నెలల క్రితం రోడ్డంత త్రవ్వి సన్న కంకరపోసి వదిలేయడంతో రోడ్డుమీద వెళ్తున్న వాహనాల రద్దీతో లేచిన దుమ్ము ధూళి అంత ఇరుప్రక్కల ఇళ్ళల్లో, షాపులలో నివసిస్తున్న వారిపై, పాదాచారులపై దుమ్ము కళ్ళలో పడడం వలన అనారోగ్యంపాలు కావడం జరుగుతుందన్నారు. ఎన్నిసార్లు ప్రజానాయకులు నిరసన తెలిపిన అధికారుల చెవినపడడంలేదని ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రధాన రహదారి రిపేరు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగాని రాములు గౌడ్, కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, సర్పంచ్ చింత కుంట్ల మనోజ్, నాయకులు చింతకుంట్ల సురేష్, గోపగాని రమేష్, గోపగాని వెంకన్న, రాజేష్, విజయ్, మహిళలు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి



ప్రజాపక్షం/మునగాల: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోఆపరేటివ్ సొసైటీలలో ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ ద్వారా పదవులు భర్తీ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సుందరయ్య భవన్‌లో జరిగిన సిపిఎం మండ విస్తృత స్థాయి సమావేశంలో చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కోఆపరేటివ్ సొసైటీల నిర్వీర్యం చేయడం కోసమే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే అనేక సహకార సంఘాలు రాష్ట్రంలో అవినీతిలో కురుకుపోయిందని, ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. సహకార సంఘాలు నామినేటెడ్ పదవులతో రైతులకు మరింత నష్టం జరుగుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముల్కలపల్లి రాములు, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, షేక్ సైదా, స్వరాజ్యం పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే మున్సిపల్ ఆఫీసులో తెలపండి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా పోచంపల్లి పట్టణానికి సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ఈ నెల 10వ తేదీ లోపు మున్సిపల్ కార్యాలయంలో తెలపాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మున్సిపాలిటీ ఓటర్ల జాబితాను విడుదల చేశారు. క్వాలిటీ పరిధిలోని 13 వార్డులకు వార్డుల వారీగా ఓటర్ల జాబితా మున్సిపల్, తాహసిల్దారు, ఎంపీడీవో కార్యాలయాలలో నోటీసు పోటీపై ప్రదర్శించారు. పురుషులు 7808, స్త్రీలు 8031, మొత్తం కలిపి 15,839 మంది ఓటర్లు ఉన్నట్లు వివరాలు వెల్లడించారు.



## బాల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి కోదాడ విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/కోదాడ: సూర్యాపేట జిల్లా బాల వైజ్ఞానిక ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులు ఎస్‌కె రషీద్, సిద్ధు, నాగేంద్రకుమార్, సల్మాన్, రవి, పార్థు, అఫాన్, నాగ తేజలను మండల విద్యాధికారి ఎండి సలీంషరీఫ్, జిల్లా సైన్స్ అధికారి ఎల్.దేవరాజ్ లు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సలీంషరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తి పెంపొందించుకొని భవిష్యత్‌లో ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ అశోక్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' చట్టాన్ని కాపాడుకుందాం



ప్రజాపక్షం/మునగాల: వామపక్షాల ఒత్తిడితో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేసి మోడి సర్కార్ జీ రాంజీ పేరుతో నూతన చట్టం తెచ్చిందని, ఇది ప్రజా వ్యతిరేకమైన చట్టమని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల ముందు ఉన్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని కొక్కిరేణి సెంటర్ వద్ద మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, బచ్చలకూర స్వరాజ్యం, షేక్ సైదా, చందా చంద్రయ్య, వీరబోయిన వెంకన్న, అనంతు గురవయ్య, తుమ్మ సతీష్, సొంపంగు నర్సయ్య, సీతారాములు పాల్గొన్నారు.

## ఉచిత శిబిరాలను సద్వినియోగం



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగపర్చుకోవాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి సహకారంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దూపహాడ్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నన్నెపంగు కమలమ్మ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ డి శ్రీనివాసరావుతో కలిసి ఆయన పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశయ్య, వీడిమెలపు దామోదర్ రెడ్డి, పశు వైద్యాధికార్లు వెంకన్న, కిరణ్ కుమార్, జయసుధ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పాఠశాలకు మంచిపేరు తేవాలి



ప్రజాపక్షం/గరిడేపల్లి: విద్యార్థులు మంచిగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పాఠశాలలో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకవస్తే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి చత్రునాయక్ సర్పంచ్‌ను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన కలెక్టర్‌కు సన్మానం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్‌గా చంద్రశేఖర్ బడుగు బాధ్యతలు స్వీకరించారు,శుక్రవారం జగిని టెక్స్ టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాద పూర్వకంగా కలిసి, చేనేత శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా గత 69 సంవత్సరాలనుండి వస్త్ర వ్యాపారం చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న,జగిని సేవల గురించి, ,ప్రతీ సంవత్సoర చలివేంద్ర ములు, మరియు ప్రజా సేవా కార్యక్రమంల గురించి,జగిని దంత వైద్య శాల డాక్టర్ ఆదిత్య నిరుపేదలకు ఫ్రీగా,ట్రీట్మెంట్ గురించి జగిని వెంకన్న వివరించారు.

## ఆత్మరక్షణకు కరాటే



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కరాటే ఆత్మరక్షణకు దోహదపడుతుందని ఉట్లపల్లి గ్రామ సర్పంచ్ కొనకంచి చంద్రశేఖర్‌రావు, ఎంఈవో ఆర్.మంగ్యానాయక్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు కరాటే శిక్షణను ప్రారంభించి వారు మాట్లాడారు. కరాటేలో మెళకువలు నేర్చుకుంటే స్వీయ ఆత్మరక్షణకు ఉపయోగమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి రవి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కవిత, కరాటే శిక్షకులు బంటు రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

ప్రజాపక్షం/చిట్యాలః బాల్యం నుండి తమతో కలిసి చదువుకుని మరణించిన స్నేహితుడి కుటుంబానికి చేయూతనందించారు చిట్యాల పట్టణానికి చెందిన యువకులు. 1995/96లో తమతో కలిసి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన గుంటోజు వెంకన్నచారి ఇటీవల గుండెపోటుతో మరణించారు. పేద కుటుంబ సభ్యులను ఆదుకువాలన్న సంకల్పంతో పలువురు స్నేహితులు రూ. 26వేల నగదును వెంకన్న భార్య, కుమారిడికి శుక్రవారం అందజేశారు. తాము చేసిన సహాయం కుటుంబానికి కొంతమేరకైనా ఉపయోగపడాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి వారిని ఆదుకునేందుకు ముందుకువస్తామని వెంకన్న కుటుంబానికి హామీ ఇచ్చారు.



# నిరుపేదలకు నిత్యావసర సరుకులు



ప్రజాపక్షం/చండూరుః ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ,గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ , గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యా సంస్థల యందు 25వ నెల నిత్యవసర సరుకుల పంపిణిని నిరుపేదలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకులను పంపిణీలో భాగంగా 25వ నెలలో కూడా 30మందికి పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. మా జీవితం ఉన్నంత వరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వార నిరుపేదలకు ఉచిత నిత్యావసరాలు పంపిణీతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్స్ భార్గవ్ , పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బోడ సాయిరామ్ , బుషిపాక యాదగిరి, బోడ విజయ్ ,గోపి పాల్గొన్నారు.

## సిపిఐ 100ఏళ్ల ముగింపు బహిరంగ సభ జయప్రదం చేయండి



ప్రజాపక్షం/డిండి; జనవరి 18న ఖమ్మం నగరంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ళ ముగింపు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం డిండి సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండ సిపిఐ జెండా అని దున్నే వాడికే భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర సిపిఐ పార్టీదని అన్నారు. అనంతరం సిపిఐ అగ్ర నేత, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి బర్ధన్ 10వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ తరుపున సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన సర్పంచ్‌లను , వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండల సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, మండల సహాయ కార్యదర్శి శైలేష్, కార్యవర్గ సభ్యులు కేశవులు, శ్రీనయ్య, వెంకటేశ్వర్లు, నవీన్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ బర్ధన్ జీవితం స్ఫూర్తిదాయకం




ప్రజాపక్షం/దేవరకొండ; సిపిఐ జాతీయ అగ్రనేత, సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబి బర్ధన్ 10వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ పల్లా పర్వత్‌రెడ్డి కార్యాలయంలో బర్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తన చివరి శ్వాస వరకు మార్క్సిజం లెనినిజం సిద్ధాంతాలను కామ్రేడ్ బర్ధన్ ఆచరించాడని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న బర్ధన్, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకై యావత్ దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని చేశారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ సహాయ కార్యదర్శి జ్యోతి బస్, నాయకులు వెంకటయ్య,మల్లయ్య, వెంకటయ్య, మల్లయ్య, సైదులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా ఓటర్ల జాబితా

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ మున్సిపల్ వార్డుల వారిగా గురువారం విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితా అస్తవ్యస్తంగా ఉందని బిజేపి పట్టణ అధ్యక్షులు కొండా హరీష్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ పట్టణంలోని ఒక్కొక్క వార్డులో సుమారుగా 250 మంది ఓటర్లను వేరే వేరు ప్రాంతాల వారిని యాడ్ చేశారని, వీటన్నింటిని క్షుణంగా పరిశీలించి తిరిగి వాటిని పాత మ్యాపింగ్ ప్రకారం చేసి మళ్లీ వార్డుల వారిగా జాబితాను ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పట్టణ నాయకులు కొప్పెర సాయి, చుక్క హరిష్ పాల్గొన్నారు.





## ప్రయాణికులను ఓవర్‌లోడ్ చేయవద్దు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రయాణికులను ఓవర్‌లోడ్ చేయవద్దని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా మాస వేడుకల్లో భాగంగా సూర్యాపేట కొత్త వ్యవసాయ మార్కెట్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలన్నారు. విధిగా లైసెన్స్‌లు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని కోరారు. ఆర్‌టిఓ జయప్రకాష్ రెడ్డి, సిఐలు వెంకటయ్య, రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఎంవిఐలు రాజ్ మొహమ్మద్, ఆదిత్య, ఏఎంవిఐలు పాల్గొన్నారు.



## స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలి

ప్రజాపక్షం/డిండి; స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సురిగి వినయ్‌కుమార్, వట్టిపు శివకుమార్‌లు అన్నారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంస్థ ఏదైనా ఉందంటే అది కేవలం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని అన్నారు. దేశంలో నేటికి, నాటికి విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నటువంటి ఏకైక సంస్థ ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో హర్షిత, హబీబా, అక్షర, అనూష, కార్తీక్, జీవన్, కావ్య, సింధు, మౌనిక, నికిల్, జశ్వంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన వేడుకలు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల కేంద్రంలోని సంస్కృతి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒక్క రోజు పిఎంగా వికాస్, సిఎంగా జ్ఞానేశ్వర్, విద్యాశాఖ మంత్రిగా సాయికృష్ణ, ఆరోగ్య మంత్రిగా అశ్వక్, హోంమినిస్టర్‌గా రుత్విక్ సాగర్, కలెక్టర్‌గా ఆరాధ్య, ఎస్పీగా కరుణజ్యోతి, డిప్యూటి కలెక్టర్‌గా రేష్మా, డిఈవోగా ప్రదీప్, ఎంఈవోగా సాత్విక్, డైరెక్టర్‌గా హేమంత్, కరస్పాండెంట్‌గా అమూల్య, ప్రిన్సిపాల్‌గా ముకేష్, వైస్ ప్రిన్సిపాల్‌గా సుచరితలు బాధ్యతలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కట్టా వెంకట్‌రెడ్డి, కరస్పాండెంట్ కట్టా శిరీష, హెచ్‌ఎం సుదర్శన్‌రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు కరాటేలో శిక్షణ



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్‌లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే 6 నుండి 8వ తరగతి విద్యార్థినిలకు కరాటేలో శిక్షణను శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్, కేజిబివి పాఠశాలలలో ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు, ఎస్‌వో సరళ, ఎస్ఐ అజ్మీరా రమేష్, సినియర్ ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, సరస్వతి, పాఠశాల చైర్మన్ ప్రేమలత, కరాటే మాస్టర్ శ్రీనివాస్, కరాటే టీచర్ సంధ్య, ఉప సర్పంచ్ కొడిదాల పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు వస్కుల శ్రీనివాస్, మౌలానా, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్లకు సన్మానం



ప్రజాపక్షం/చింతలపాలెం : ఇటీవల జరిగిన ఎన్నికల్లో సిపిఎం తరపున గెలు పొందిన ఆరవ వార్డు మెంబర్ షేక్ మస్తాన్, ఐదో వార్డు మెంబర్ షేక్ మీరాబి ఉస్మాన్, ఏడవ వార్డు మెంబర్ షేక్ జమీల మౌలా, ఉపసర్పంచ్ జంగాల అనంతమ్మలకు సూర్యాపేట నందు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి నాగార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు.



## డిఎస్ఆర్ ట్రస్టు అండ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నిరుపేద కుటుంబాలకు ఆపదలో డిఎస్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందని డిఎస్ఆర్ ట్రస్టు 14 వార్డు ఇందిరమ్మ కమిటి మెంబర్ దగ్గుపాటి బాబురావు అన్నారు. హుజూర్‌నగర్‌లోని తిలక్‌నగర్ 14వార్డులో శుక్రవారం డిఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెమ్మాజు భద్రయ్య, సురబి సైదమ్మ, లక్ష్మాచారి, పెద్దారపు రామకృష్ణ, అల్వాల ఉపేందర్, కోలపూడి కళ్యాణ్, మామిడి అశోక్, కొండల్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు ఆదర్శనీయం



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని దొండపాడు ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసా చారి 2025 క్యాలెండర్ ఇయర్‌లో ఒక సెలవు కూడా వినియోగించుకోకుండా పాఠశాలకు హాజరై ఆదర్శంగా నిలిచారు. ఉపాధ్యాయులకు 22 సెలవులు ఉండగా శ్రీనివాసా చారి ఒక సెలవు కూడా పెట్టుకోకుండా పనిచేశారు. ఆయనవి 22 సెలవులు మిగిలిపోవడం గమనార్హం. అంతేకాక ఆయన సొంత ఖర్చులతో విద్యార్థులకు నిత్యం అల్పాహారం కూడా అందిస్తున్నారు.

## విప్లవ గౌరవంతో అంతిమయాత్ర

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు, ప్రజా ఉద్యమాలకు అంకితమై జీవితం గడిపిన కామ్రేడ్ చిత్తలూరి పాపయ్య అంతిమయాత్ర శుక్రవారం విప్లవ గౌరవంతో ఘనంగా జరిగింది. ఈ అంతిమయాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణ రెడ్డి స్వయంగా పాల్గొని పాడెను మోసి నివాళులర్పించారు. ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసిన కామ్రేడ్ పాపయ్యకు గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు కన్నీటి వీడ్కోలు పలికారు. పూల వర్షంతో సాగిన అంతిమయాత్రలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 30న ఎన్‌జి కాలేజీ గ్రౌండ్‌లో లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జాతిపిత మహాత్మా గాంధీజీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీ జ్ఞానం ప్రతిష్ట ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమం జనవరి 30న నల్లగోండ పట్టణంలోని ఎన్‌జి కాలేజీ గ్రౌండ్‌లో జరుగనుంది. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహాల ప్రదర్శనతో పాటు,ఆయన జీవిత సిద్ధాంతాలు,ఆశయాలు,విలువలను ప్రజలకు చేరువ చేస్తూ అవి మన దైనందిన జీవితంలో ఆచరణలోకి రావడానికి చైతన్యం కలిగించడం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. యువతకు ఆయన ఆలోచనలు మార్గదర్శకంగా నిలవాలని, ప్రతి ఒక్కరూ గాంధీజీ సిద్ధాంతాలను తమ జీవన విధానంలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు,ప్రత్రికా సమావేశంలో చీఫ్ అడ్వైసర్ ఎంవి గోనా రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోచైర్మన్ యానాలా ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు,నీరుడు దయాకర్ రెడ్డి ప్రోగ్రామ్ కన్వీనర్,కె కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండలంలోని భీమనపల్లి,చర్లగూడెం గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు, నోట్ బుక్స్‌లను యువ నాయకుడు నంద్యాల శ్రీనివాస్ పంపిణీ చేశాడు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా వృధా ఖర్చు చేయకుండా విద్యార్థిని,విద్యార్థులకు వారికి అవసరమయ్యే సామాగ్రిని బహుపించామని తెలిపారు,అదే విధంగా విద్యార్థులు గురువులు బోధించే పాఠాలను విని బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.కార్యక్రమంలో నంద్యాల జానీ,రాజేష్,ప్రవీణ్,జయంత్ అభిలాష్,రాజకుమార్,పవన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తిథి భోజనానికి చేయూతనిస్తా



**ప్రజాపక్షం/హాలియా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం నూతనంగా తిథి భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఇచ్చిన పిలుపుమేరకు తాము విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేస్తానని కొత్తగా పదవి బాధ్యతలు స్వీకరించిన మాలే అరుణ సత్యనారాయణరెడ్డి ముందుకు వచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని ఉమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన మాలే అరుణ సత్యనారాయణరెడ్డి దంపతులకు ప్రధానోపాధ్యాయురాలు అన్న బత్తుల శైలజ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందిస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ లకు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పంపిణీ చైర్మన్ ధనమ్మ,ఉపసర్పంచ్ రాధా,జానారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ్మాచారి,రవీంద్ర చారి, సంధ్య, ఉమారెడ్డి, వినోద తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలకు



**ప్రజాపక్షం/హాలియా:** నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని నాగార్జునసాగర్ నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హైదరాబాద్ లోని ఎంపీ ఇంటికి తరలి వెళ్లారు. శుక్రవారం ఎంపీ రఘువీర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు నడుమ నిర్వహించాలని తలంపుతో ఆయన అభిమానులు,పార్టీ కార్యకర్తలు ఉదయం హైదరాబాద్ ఎంపీ ఇంటికి చేరుకున్నారు. అనంతరం జిల్లా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ ఆధ్వర్యంలో కేకు ఏర్పాటుచేసి ఎంపి రఘువీర్ రెడ్డి తో కట్ చేయించారు. సాగర్ ప్రాంతానికి వెళ్లిన అభిమానులకు కేకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాండు నాయక్,సిద్దు యాదవ్,రాజు గౌడ్,వినోద్, నరసింహ,రాజశేఖర్,శ్రీకాంత్,సత్యం, విశ్వనాథ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /హాలియా:** నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు హాలియాలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎంపీ రఘువీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో కేక్ ఏర్పాటు చేసి పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి దానిని కట్ చేశారు. అనంతరం కేకులు వాటి కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి పాల్గొన్నారు.





## నోముల రోడ్డుకు మరమ్మతులు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని నోముల గ్రామంలో అంతర్గత మెయిన్ రహదారిలో పడిన పెద్ద గుంతలకు మోక్షం లభించింది. గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి వెళ్లే రహదారి గ్రామ చెరువు సమీపంలో మూడవ వార్డు పరిధిలోని కుమ్మరి వారి వీధిలో పడిన పెద్దపెద్ద గుంతల వల్ల గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఐదేళ్లుగా గ్రామంలో పంచాయతీ పాలకవర్గం లేక సమస్యలు తీష్టవేశాయి. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదీరడంతో ప్రధాన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తున్నారు. అందులో భాగంగా గ్రామ సర్పంచ్ పొట్ట బత్తుల జయమ్మ వెంకటేశం ఆధ్వర్యంలో కుమ్మరి వారి వీధిలో పడిన పెద్ద పెద్ద గుంతల వద్ద సిమెంట్ గూనలు వేసి సిమెంటు, కంకరతో కూడిన కాంక్రీట్‌ను వేశారు. గ్రామస్తుల నాలుగేళ్ల కష్టాలు తీరినట్లయింది.

## టిఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నకిరేకల్:** టిఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్,అధ్యాపకదర్శిని,వాల్ స్టిక్కర్లను ఆ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలన్నారు.డైరీలో ఉపాధ్యాయ సర్వీసు నిబంధనలు,ప్రభుత్వ జీఓలు గురించి,హ్యాండ్ బుక్ వివరణాత్మక విద్యా సంబంధిత పూర్తి సమాచారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీసభ్యులుటి.నర్సింహమూర్తి,జిల్లా నాయకులు ఆర్.రాకేష్ కుమార్, జి.శ్రీలత,నకిరేకల్,శాలి గౌరారం,కేతేపల్లి మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు కె.శ్రీనివాస్, ఈ.హరికృష,కె.రవికుమార్,పి.జయసాగర్, సీనియర్ నాయకులు పి.తిరుమలయ్య,బి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో తప్పులు సవరించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పులను సవరించాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్‌అలీ డిమాండ్ చేశారు. త్వరలో జరిగే మున్సిపాలిటి ఎన్నికల్లో భాగంగా హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరెడ్డి గురువారం విడుదల చేసిన 28 వార్డుల ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్‌అలీ మున్సిపాలిటిలో వార్డుల వారిగా పరిశీలించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ హుజూర్‌నగర్ మున్సిపాలిటి పరిధిలో 28 వార్డులలో నివసించే ప్రజలు ఓటర్లు తమ తమ కుటుంబ సభ్యుల, వార్డు పరిధిలోని ఓట్లను పరిశీలించుకోవాలని కోరారు. ఓటర్లకు ఏమైనా అభ్యంతరాలుంటే మున్సిపల్ కమిషనర్‌కు రాతపూర్వకంగా జనవరి 4 సాయంత్రం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## కొండల్‌కు సన్మానం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ 13వ వార్డు మెంబర్ విద్యా వంతుడు, పేదరికంలో పెరిగి ప్రజల సమస్యలు తీర్చచడం కోసం, వారి అభివృద్ధి కోసం ఇటీవల జరిగిన స్ధానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాడు. ఈసందర్భంగా అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు పర్వతం కొండల్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ కాలనీ వాసులు కప్పెర నరహరి, సంతోష్, సుధాకర్, నరేష్, రాములు పాల్గొన్నారు.



## బస్సు ఢీకొని బాలుడి మృతి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ పట్టణ పరిధిలోని చర్లపల్లి చెందిన కందుకూరి ఋషి(13) 9వ తరగతి విద్యార్థి రోడ్ దాటుతుండగా కాచిగూడ నుండి కందుకూరికి వెళ్తున్నా అర్‌టిసి బస్ డ్రైవర్ బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటు వచ్చి కాలినడకన రోడ్ దాటుతున్న ఋషిని ఢీకొట్టడంతో రెండు కాళ్ళు విరిగి, తలకు,ఇతర శరీర భాగాలకు బలమైన దెబ్బలు తగిలి, ఉస్మానియా హాస్పిటల్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు రూరల్ ఎస్‌ఐ సైదబాబు తెలిపారు. మృతుని పెద్దమ్మ కందుకూరి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

## ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా శ్రీనివాసులు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట విద్యుత్ శాఖ ఇన్‌చార్జి సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా ఎ శ్రీనివాసులు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఫ్రాంక్లిన్ పదవి విరమణ పొందగా ఆ స్థానంలో శ్రీనివాసులు ఇంచార్జి సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట సర్కిల్ పరిధిలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతోపాటు, వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఆయనకు ఇంచార్జి డిఇ టెక్నికల్ ఎన్ వెంకట కిష్టయ్య, సూర్యాపేట జిల్లాలోని ఏడిఏలు, ఏఈలు, ఇంజనీరింగ్ సిబ్బంది, వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఆఫీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :** రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులో శుక్రవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని ఇందుర్తికి చెందిన ఏరుకొండ లింగయ్య(40) శుక్రవారం మృతిచెందారు.బుధవారం తన వ్యక్తిగత పనిపై చింతపల్లి మండలం మాల్‌కు వెళ్లినఆయన,సాగర్ రహదారి దాటుతుండగా ప్రమాదం జరిగింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మరణించారు.మృతుడికి భార్య,కుమారుడు,కుమార్తె ఉన్నారు.

## తెలంగాణకు సంబంధించిన అన్నిరకాల వంట రుచులు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణకు సంబంధించిన అన్నిరకాల రుచులతో పట్టణంలో రెస్టారెంట్ నీలగిరి రుచులు,ఎన్ఆర్ ఫ్యాషన్ కేఫ్‌ను పెట్టడం ఇదే మొదటిసారి అని మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డిలు అన్నారు.పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు,వీటి కాలనీ వద్ద ఏర్పాటు చేసిన నూతన రెస్టారెంట్ నీలగిరి రుచులు,ఎన్ఆర్ ఫ్యాషన్ కేఫ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్లగొండ పట్టణం దినదినం ఎంతో అభివృద్ధి చెందుతుందని వివిధ రకాల సంబంధించిన వాణిజ్య సంస్థలు నెలకొల్పుతున్నారని పేర్కొన్నారు.ఇంత పెద్ద పట్టణానికి వివిధ ప్రాంతాలు వస్తున్న ప్రజలకు మంచి రుచికరమైన తెలంగాణకు సంబంధించిన అన్నిరకాల రుచలను అందించేందుకు నీలగిరి రుచులు రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.జిల్లా ప్రజలు రెస్టారెంట్ జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వంగురి రమేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,రెస్టారెంట్ ఓనర్స్ చిట్టి మల్ల చంద్రశేఖర్,గుంటోజ్ మహేష్.చిట్టి మల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/నందికొండ:**నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ నియోజకవర్గంలో క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని నింపేలా నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను విఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నఈ క్రికెట్ టోర్నమెంట్‌కుమాజీ జడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,వైన్స్ రాజా ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కుందూరు రఘువీర్ రెడ్డి ప్రజాసేవా దృక్పథాన్ని గుర్తుచేస్తూ,ఆయన జన్మదినోత్సవాన్ని క్రీడా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్ల రామకృష్ణ, వెంకటేశ్వర్లు,ఈర్ల రాంబాబు,రామకృష్ణా రెడ్డి,మద్దూకూరి రాంబాబు,ఓబీసీ నాయకులు జంగయ్యతో పాటు పలువురు,యువ నాయకులు,క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



**ప్రజాపక్షం/పాలకవీడు:** హిందు దేవి దేవతలను, మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు యూట్యూబర్ అన్వేష్‌పై పాలకవీడు పోలీస్‌స్టేషన్‌లో సామాజిక కార్యకర్త నక్కా శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ యూట్యూబర్ అన్వేష్‌పై డిసెంబర్ 28వ తేదీన తన యూట్యూబ్ ఛానల్ ద్వారా భారతదేశంలోని హిందుదేవి, దేవతలను హిందు మహిళలను కించపరుస్తూ మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ మనుషులను హత్య చేయండి అని బహిరంగ వ్యాఖ్యలు చేస్తూ సమాజంలో హింసను ప్రేరేపించేలా మాట్లాడటం సమాజంలో శాంతిభద్రతలకు సుస్థిరతకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. వెంటనే ఫిర్యాదుపై విచారణ చేపట్టి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు రామావత్ నరినాయక్, మలావత్ లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

## వీధి కుక్కల కాటు నుండి పట్టణ ప్రజలను కాపాడండి



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేర్ పురపాలక సంఘం పరిధిలోని ఐదో వార్డులోని క్రాంతి నగర్ మెయిన్ రోడ్డు, వివేకానంద నగర్ మరియు బంద్రు నరసింహ వీధిలో కుక్కలు విపరీతంగా ఉండటం వలన చిన్న పిల్లలను పెద్దలను వాహనదారులను కుక్కలు వెంబడించి కరుస్తున్నాయని కుక్కలు వెంబడించే క్రమంలో వాహనదారుల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగాయాని ప్రమాదాలు జరిగిన కానీ మున్సిపల్ అధికారులు మాత్రం వీధి కుక్కల పై ఎలాంటి నియంత్రణ చర్యలు తీసుకొనడంలేదని ఆరోపిస్తున్నారు. ఐదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ సంఘు భూపతి తక్షణమే కుక్కకాటు నుండి పట్టణ ప్రజలను, వార్డు ప్రజలను కాపాడాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

## నూతన బోర్ ప్రారంభం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** స్దానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నీటి అవసరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్న విషయం పాఠశాల పరిశీలనలో తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత డిసెంబర్ నెలలో ఇచ్చిన హామీ మేరకు విద్యార్థులకు,ప్రత్యేకంగా బోర్ ను మంజూరు చేశారు. నూతన బోర్‌ను ఆ బోర్‌ను ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి స్విచ్ వేసి ప్రారంభించారు.





## పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 5, 6, 7 తేదీల్లో వరంగల్‌లో జరిగే పీడీఎస్‌యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇందూరు సాగర్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై పీడీఎస్‌యు అనేక పోరాటాలు చేస్తుందన్నారు. విద్యార్థి హక్కుల కోసం, సామాజిక, రాజకీయ పరిణామాలపై పీడీఎస్‌యు అలుపెరుగని ఉద్యమాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ధారావత రవి, వాంకుడోతు సైదా, ధీరావత్ సురేష్‌నాయక్, ప్రవీణ్, మధుక్, లోకేష్‌లు

## బిసిలకు రక్షణ చట్టం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ శుక్రవారం అన్నారు. రోజురోజుకు అకారణంగా బీసీలపై దాడులు చేయడమే కాకుండా కులం పేరుతో తిడుతూ సామాజిక బహిష్కరణ చేస్తున్న వారి ఆగడాలను అరికట్టాలంటే బీసీలకు కూడా బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని అన్నారు. కొన్ని గ్రామాల్లో వీడీసీ గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో బీసీ కులాల వారిని సాంఘిక బహిష్కరణతో పాటు గ్రామ బహిష్కరణ కూడా చేస్తున్నారని అన్నారు. వృత్తి పని చేసుకునే కులాలను కులం పేరుతో తిడుతూ పనిని కించపరుస్తున్నారని అన్నారు. ఇటీవల బీసీ రాజకీయ నాయకులపై కూడా దాడులు పెరిగతాయని బీసీలపై జరిగే దాడుల విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేసి తక్షణమే బీసీలకు న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు.

## సర్పంచులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/నాంపల్లి :**మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు పరిచయ సమావేశ కార్యక్రమాన్ని సోమవారం ఎంపిడిఓ కార్యలయంలో ఏర్పాటు చేశారు.సర్పంచులకు శాలువాలు,పూల దండలతో ఘనంగా సత్కరించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అభివృద్ధి కొరకు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గూగులోతు దేవాసింగ్,ఎంఈఓ కే మల్లికార్జున రావు,మండల ప్రత్యేక అధికారి దేవరాజు, పంచాయతీ కార్యదర్శులు,32 గ్రామపంచాయతీల నూతన సర్పంచులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పరిశీలించిన సర్పంచ్

**ప్రజాపక్షం/బొమ్మలరామరం :** మండలంలోని సోలిపేట గ్రామంలో నూతన సర్పంచ్ పావనిఇంద్రసేనారెడ్డి, ఉప సర్పంచ్ శిరీష రాజు యాదవ్ శుక్రవారం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలో చదివే పిల్లలకు సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఆంజనేయులు గౌడ్, మహేష్ యాదవ్, ధీరావత్ స్వామి నాయక్, మమత మహేష్, సెక్రటరీ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ మమత, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు రాజేష్ గౌడ్, భరత్ గౌడ్, కారోబార్ భాగ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే వీరేశంను కలిసిన సర్పంచ్ రాఘవులు

ప్రజాపక్షం/నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ గ్రామ సర్పంచ్ ఆడెపు రాఘవులు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉపసర్పంచ్ యానాల సరిత సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ యానాల శేఖర్ రెడ్డి,ఆలయ చైర్మన్ యానాల యాదగిరిరెడ్డి,మాజీ సర్పంచ్ ముసుకు పాపమ్మ పుల్లయ్య,మాజీ ఉపసర్పంచ్ బొడ్డుపల్లి లక్ష్మణ్,నాయకులు ఆడెపు సైదులు,ఓరుగంటి విష్ణు,కక్కిరేని సైదులు,ముస్కు శ్రీను,బుడిగ వెంకన్న,కిరణ్ తదితరులు ఉన్నారు.

## కరాటే దుస్తుల పంపిణీ




ప్రజాపక్షం/మాడుగులపల్లి :మండలంలోని కన్నెకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మారేపల్లి లక్ష్మి రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థినిలకు దుస్తులు పంపిణీ చేయాలని ఆలోచనతో ఈరోజు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా వివరించారు.ఇట్టి దుస్తులను స్థానిక ఎంపిడిఓ వంశీధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ

ప్రజాపక్షం/నాంపల్లి : ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ్ కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణను శుక్రవారం మండలంలోని కేజీబీవీ,యుపిఎస్ దామెర,జెడ్‌పిహెచ్ఎస్ నాంపల్లి,పసునూరులలో స్పెషల్ ఆఫీసర్ దేవరాజు ప్రారంభించారు.అమ్మాయిలకు నేటి సమాజంలో తనను తాను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ చాలా అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జునరావు ఉన్నారు.

## పాఠశాలలో స్టేజీ నిర్మాణ పనులు

ప్రజాపక్షం/ రామన్నపేట: మండలంలోని బోగారం సర్పంచ్ కూనూరుసాయికుమార్ గౌడ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో స్టేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



# చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం




ప్రజాపక్షం/తుర్కపల్లి : తుర్కపల్లి మండలంలోని చిన్న లక్ష్మాపూర్ గ్రామానికి బస్సు సౌకర్యం కలిగిందని, గ్రామానికి వచ్చే రోడ్డు దెబ్బతిన్నతిన్న క్రమంలో గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష్ భాస్కర్ రెడ్డి తమ సొంత నిధులతో రోడ్డును బాగుచేయడం జరిగిన నేపథ్యంలో బస్సు సౌకర్యం అందరికి ఉపయోగమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసి సికింద్రాబాద్ నుండి తుర్కపల్లి బస్సును ప్రారంభించిన బాలల హక్కుల పరిరక్షణ సమితి మెంబర్ గోగుల సరిత మాట్లాడుతూ బస్సు సౌకర్యాన్ని గ్రామ ప్రజలు, విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పార్వతి చిన్నానాయక్, వార్డు మెంబర్లు బొల్లు నరసింహులు యాదవ్, మహేష్, రమావత్ నరేష్, ఓర్సు రాములు, సరితా రమేష్, మోత్కుపల్లి రాజు, గ్రామస్తులు గోపనబోయిన మల్లేష్, శ్రీశైలం పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

ప్రజాపక్షం/ రామన్నపేట: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ఆయన నివాసంలో మండలంలోని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఈడెం రాధాశ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మిర్యాల రాజ్‌కుమార్, ఇడెం శ్రీనివాస్, సండ్ర లింగయ్య, మిర్యాల జగన్, ఎల్ల కృష్ణారెడ్డి, పాశం సతీష్‌రెడ్డి, పిట్ట మహేందర్‌రెడ్డి, తలారి నరసింహ, పోచబోయిన జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు అందజేత



ప్రజాపక్షం/వలిగొండ : అరూరు గ్రామపంచాయతీ 3వ వార్డు నెంబర్ కసిరె బోయిన మత్యగిరి తను సొంత నిధులతో వీధి దీపాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి వైస్ ప్రెసిడెంట్ వాకిటి అనంత రెడ్డి, అరూర్ గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కోడితాల కర్నాకర్, వార్డు నెంబర్లు రేక మత్స్యగిరి, వేముల అనిల్ కుమార్, కేదరి నరేష్, మనీషా, దామర అంజయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జెండా దిమ్మె ధ్వంసం

ప్రజాపక్షం/నకిరేకల్ : మండలంలోని మోదిని గూడెం గ్రామంలో బిఆర్ఎస్ జెండా దిమ్మె,పైపును ధ్వంసం చేయడం పట్ల ఆ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆ పార్టీ మండల యూత్ అధ్యక్షులు పేర్ల కృష్ణకాంత్ విలేకరులతో మా ట్లాడుతూ బిఆర్ఎస్ కి రోజురోజుకు ప్రజలో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక పార్టీ దిమ్మె,జండా పైపు ధ్వంసం చేయడం దుర్మార్గ చర్యని పేర్కొన్నారు.జెండా దిమ్మెను కూల్చిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమా వేశంలోగ్రామ శాఖ అధ్యక్షులు వలిశెట్టి శ్రీనివాస్,వార్డు సభ్యులు బరిశెట్టి నాగరాజు, నాయకులు కుర్ర పర్వరాములు,చిమ్మట పవన్,కుర్ర సంతోష్,కుర్ర సైదులు,పేర్ల యల్లయ్య,వలిశెట్టి నాగరాజు,లోకాని మనోజ్,పేర్ల రవిలు పాల్గొన్నారు.



## గీత కార్మికుడికి గాయాలు

ప్రజాపక్షం/మోటకొండూరు : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారీ పడి ఓ గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన మండలంలోని నాంచారిపేట గ్రామంలో చోటుచేసుకుంది. నాంచారిపేట గ్రామానికి చెందిన పోతగాని శంకర్ అనే గీత కార్మికుడు వృత్తి నిర్వహణలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారీ కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని భువనగిరి వినూత్న ఆసుపత్రికి తరలించారు. కాగా నిరుపేద కుటుంబానికి చెందిన పోతగాని శంకర్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, గీత కార్మికులు కోరుతున్నారు.

### తాటి చెట్టుపై నుండి పడి గీతకార్మికుడికి తీవ్రగాయాలు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలైన గీత కార్మికుడి సంఘటన ముక్తాపూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ముక్తాపూర్ గ్రామానికి చెందిన ఇట్టమోని పాండు (60) తండ్రి రాములు వృత్తిరీత్యా తాటిచెట్టు ఎక్కి కల్లు ఒడిసే క్రమంలో ప్రమాదవశాత్తు జారీ కిందపడి తీవ్ర గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి హుటాహుటిన ప్రభుత్వ భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరింత మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి ఎయిమ్స్‌కు తరలించారు.

## ఎంపి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్: నల్లగొండ పార్లమెంట్ సభ్యులు,యువనేత కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రం ప్రధాన సెంటర్‌లో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు.
ప్రజాపక్షం/మాడుగులపల్లి : నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘు వీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి మర్యద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





## ఆలేరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులుగా కంతి మధు

ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షునిగా శారాజుపేట గ్రామ సర్పంచ్ కంతి మధును ఏకగ్రీవంగా మండల సర్పంచ్‌లు ఎన్నుకున్నారు. అనంతరం మండల సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులుగా కందిగడ్డ తండా బోరీలాల్ నాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంతి మధు ఎన్నికకు సహకరించిన మండల సర్పంచ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని సర్పంచ్‌ల తరఫున సర్పంచ్‌లకు ఏ విధమైన సహాయ సహకారం పై ముందుండి సర్పంచ్‌ల పక్షాన నిలబడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందనపల్లి గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య, సాయి గూడెం గ్యార కవిత సంపత్, పటేల్ గూడెం గ్యార కుమార స్వామి, గొలనుకొండ ఇందూరి యాదిరెడ్డి, మంతపురి పసుల సతీష్ రెడ్డి, కొల్లూరు జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## భువనగిరి ఎస్‌సి సెల్ అసెంబ్లీ అధ్యక్షుడిగా బాలస్వామి

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి ఎస్సీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులుగా భువనగిరి మండలం బస్వాపురం గ్రామానికి చెందిన అన్నంపట్ల బాలస్వామి నియమితులయ్యారు. శుక్రవారం భువనగిరిలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్ జిల్లా కార్యాలయంలో బాలస్వామికి నియామక పత్రాన్ని అందజేశారు. తన ఎన్నికకు కృషి చేసిన జిల్లా పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఎదుగుదలకు పట్టుదలతో కృషి చేస్తానని పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు.

## పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పొడిగింపు


ప్రజాపక్షం/యాదాద్రి : 2025/26 విద్యాసంవత్సరానికి గానూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో వివిధ కోర్సులలో విద్యనభ్యసిస్తున్న అర్హులైన యస్.సి విద్యార్థినీ/విద్యార్థులు (ఫ్రెష్ మరియు రెన్యువల్)కు గాను పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకొనుటకి చివరి తేది. 31.03.2026 వరకు గడువు పొడిగించారని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి (ఇంచార్జ్) శ్రీమతి పి.సాహితి ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యార్థుల ఉపకారవేతనాల నమోదు ప్రక్రియ పోస్ట్ మెట్రిక్ (ఫ్రెష్ మరియు రెన్యువల్) కోసం ఈ పాస్ వెబ్ సైట్ http://telanganaepass.cgg.gov.in (E Pass Portal) నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఎంపి చామలకు శుభాకాంక్షలు



ప్రజాపక్షం/ రామన్నపేట: ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కొమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమ్మాయిగూడెం గ్రామాభివృద్ధి, ఇతర పనుల గురించి ఎంపీ దృష్టికి తీసుకెళ్లామని, దానికి ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎర్ర శేఖర్ గౌడ్, మారేపల్లి జగన్మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### ఎంపి చామలను కలిసిన యాస జనతారెడ్డి



ప్రజాపక్షం/నూతనకల్ : భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని హైదరాబాదలోని అంబర్‌పేట క్యాంప్ కార్యాలయంలో సూర్యాపేట డిసిసి వైస్ ప్రెసిడెంట్ యాస జనతా రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాత ఎరువుల దుకాణం ఘరానా మోసం

-కల్తీ మందుల అమ్మకం ఎండిన మిరప తోట
-రైతు మామిడి తిరుమలేష్ గౌడ్ వే(రో)దన
-పోలీసులకు ఫిర్యాదు
-లైసెన్స్ లేని మందుల అమ్మకం పట్టించుకోని అధికారులు









**ప్రజాపక్షం/కూసుమంచి:** ఆ పేరులోనే అన్నదాత, వ్యాపారంలో విషపుదూత, నిలువెత్తు మోసపు దూత, రైతులంటే చిన్న చూపు ధర అహంకారమే ధీమా, వ్యాపారం ఎప్పుడు చైనా వస్తువుల పద్ధతుల్లోనే అమ్మకం(రైతు తిరిగి వచ్చి అడిగితే మొహం చాటేసుడే)లైసెన్సు ఉన్న అనుమతి లేనివి మందులెన్నో, ఆయనను ఎవ్వరు ప్రశ్నించలేరు, (అధికారులైన, ప్రజాప్రతినిధులైన)ఎన్నో జీరో వ్యాపారాలు చేస్తాడు అందరూ మూస్తారు వెలుగులోకి ఒక్కటి రాదు అడగలేని బక్క రైతులు, నోట్లో నాలుక లేని పేద రైతులు ఆయనను చూస్తే నోటి నుంచి మాటే రాదు. రైతులకు ఏదైనా సందేహం వచ్చి అడిగితే గద్దిస్తాడు, అరుస్తాడు, బెదిరిస్తాడు, గెంటేస్తాడు, ఇంకేదైనా చేస్తాడు, అప్పుడు, ఇప్పుడు, మరెప్పుడైనా ఆయనకు ఇది మొదటి సారి కాదు చివరి సారి అంతకాన్ని కాదు ఎందరో రైతుల హృదయాలను నుండి వినిపించే వ్యధలు గాధలు, వివరాల్లోకి వస్తే మండల కేంద్రం మెయిన్ రోడ్డులో గల అన్నదాత ఎరువుల దుకాణం(ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్)ఘరానా మోసం చేసిందంటూ ఓ రైతు ఆవేదన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా మోతే మండలం హుషానాబాద్ గ్రామంకు చెందిన మామిడి తిరుమలేష్ గౌడ్ అనే ఓ ఒక్క రైతు కూసుమంచి మండల కేంద్రంలో అన్నదాత ఎరువుల దురాణంలో మిరప తోటకు పురుగుల మందులు కొనుగోలు చేశాడు.

### కల్తీ మందుల ఎండిన మిరప తోట...

మామిడి తిరుమలేష్ గౌడ్ రైతు 2025 డిసెంబర్ 3న పురుగుల మందులు కొనుగోలు చేసి డిసెంబర్ 8న స్ప్రే చేశాడు. నాలుగు రోజుల తర్వాత అనగా డిసెంబర్ 12 వరకు తోట మొత్తం ఎండిపోతున్నట్లు కనిపించింది ఇంతలోనే గ్రామ పంచాయితీ ఎన్నికలు ఉన్నందున పరిశీలిస్తున్న క్రమంలో డిసెంబర్ 12,14,16వరకు అలాగే పరిశీలన చేసిన రైతు సదరు ఎరువుల దుకాణదారుడుకి జరిగిన మిరప తోట దుస్థితిని తెలపగా దుకాణాదారుడు (కూరపాటి రఘునాధరావు) భయపడి రైతుతో ఎక్కడ చెప్పవద్దు ఏమి కాదంటూ 19,19,19 అనే మందును స్ప్రే చేయమని తానే ఆత్రంగా మందును ఫ్రీగా పంపించి కొట్టించిన ఏం ఫలితం లేకపోయింది.

### బక్క రైతు గుండె కోత...

ఎండిపోయిన చేనును చూస్తూ విలపిస్తూ రైతు మామిడి తిరుమలేష్ గౌడ్ మరో సారి దుకాణదారున్ని సంప్రదించగా చెట్టుకాయలు కొస్తే ఇగురు వస్తుందని చెప్పగా మళ్లీ రైతు ఎండిన మిరప చెట్ల కాయలు తెంపిన ఏం ప్రయోజనం లేకపోయిందని మళ్లీ కూసుమంచి దుకాణదారుడుకి తెలిపినాడు ఇక అన్నదాత ఎరువుల దుకాణ యజమాని కూరపాటి రఘునాధరావు చేసేది ఏమీ లేదని మొఖం చాటేస్తూ తన కొడుకు సందీప్‌కు ఫోన్ ఫార్వర్డ్ చేస్తూ తండ్రి కొడుకులు రైతుతో మాకు ఎటువంటి సంబంధం లేదని నీవే ఏదో తప్పు చేసి ఉంటావు అంటూ దాటవేత సమాధానాలు చేప్తూ త్రీ స్టార్ అనేది ప్రోటీన్ మందు అంటూ అది ఆన్లైన్‌లో అమ్మకాలు జరుగుతాయని ఒక సారి ఒక మాకు ఎటువంటి సంబంధం లేదంటూ రైతుని నిర్లక్ష్యం చేస్తూ పట్టించుకోవడం లేదని రైతు తన ఆవేదన వ్యక్తం చేశారు.

### బాధిత రైతు మీదనే బండలు....

కూసుమంచి ఎరువుల దుకాణంలో రైతు మామిడి తిరుమలేష్ గౌడ్‌కు అమ్మిన మందులనే అనేక మంది రైతులకు అమ్మడం జరిగిందంటే నీవు ఏదో చేసి ఉంటావని రైతు మీదనే దుకాణాదారుడు అనేక నిందలు వేస్తూ మాకు ఎటువంటి సంబంధం ఉండదు అంటూ ముందుగానే వివిధ రకాలుగా పలువురిని ఆకట్టుకునే ప్రయత్నంలో ఉన్నట్టు రైతు తిరుమలేష్ గౌడ్ తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తను గత మూడు సంవత్సరాల నుండి నమ్మకంతో ఇదే షాపులో అనేకసార్లు పురుగుమందులు విత్తనాలు కొనుగోలు చేశానని అయినా తను తప్పు చేశాడంటూ నిందలు వేయడం సరికాదంటే రైతు మామిడి తిరుమలేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

### అన్నదాత ఎరువుల దుకాణం వారి వివరణ....

మామిడి తిరుమలేష్ రైతు మిరప తోట ఎండిపోయిన సంఘటనపై అన్నదాత ఎరువుల దుకాణం బాధ్యతులు సందీప్‌ను ప్రజాపక్షం విలేకరి వివరణ కోరగా మా దుకాణంలో త్రిస్టార్ పురుగు మందును అనేక గ్రామాల్లో ఎంతో మంది రైతులకు అమ్మినామని దానిని వాడుతున్నారని ఎక్కడ కూడా కంప్లైంట్ లేదని త్రిస్టార్ మందు ఆర్గానిక్ అని అది ఆన్లైన్‌లో కూడా కొనుగోలు చేయవచ్చని అంతిమంగా మేము చేయగలిగేది ఏమీ లేదని, అది రైతు ఏదో తప్పు చేసి ఉండటం వల్ల మిరప తోట ఎండిపోయి ఉంటుందని అయినా ఒక సారి మూడు పంతొమ్మిది మందు ఇచ్చి కూడా ఒక ప్రయత్నం చేశామని కనుక మాకు ఎటువంటి సంబంధం లేదన్నారు.

### కూరపాటి రఘునాధరావుపై పోలీసులకు ఫిర్యాదు


కూసుమంచిలోని అన్నదాత ఎరువుల దుకాణ యజమాని కూరపాటి రఘునాధరావు కల్తీ మందులు అమ్మడం వల్లనే తన ఒక ఎకరం మిరప తోట ఎండిపోయిందని ఆరోపిస్తూ 2025 డిసెంబర్ 31 సూర్యపేట జిల్లా మోతే మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు రైతు మామిడి తిరుమలేష్ గౌడ్ తెలిపారు. ఇంకా ఈ విషయంపైనే తన స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారికి, ఆర్టికల్చర్ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

### ఏవో వాణి వివరణ...

కూసుమంచి అన్నదాత ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల దుకాణంలో మామిడి తిరుమలేష్ గౌడ్ రైతుకు జరిగిన సంఘటనపై కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామదుగు వాణిని ప్రజాపక్షం విలేకరి వివరణ కోరగా తాను ఈ విషయంపై అన్నదాత ఎరువుల దుకాణమును పరిశీలించానని, వారు అనేక మందికి ఇదే మందును అమ్మినట్లు చెబుతున్నారని ఇంకా ఎవరికైనా ఈ రకమైన సమస్యలే వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని అదే విధంగా మామిడి తిరుమలేష్ గౌడ్ రైతు వాడిన పురుగు మందుకు సంబంధించిన పరిశీలనలో పురుగుమందు నాణ్యత ప్రమాణాలు ఉన్నవి లేనవి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇంకా మండల కేంద్రంలో ఎన్నడు బీటీ త్రీ పత్తి విత్తనాలు అమ్మలేదని కొందరు రైతులు బయటి ప్రాంతాల నుండి తెచ్చుకొని వేసుకున్నారని ఆ బయటి ప్రాంతాల వారే రైతులకు గడ్డి మందులు సప్లై చేశారని అన్నారు. గడ్డి మందు అమ్మకం పంటలు లేని ప్రాంతాలలోనే సంవత్సరంలో ఆరు నెలలు మాత్రమే అమ్మాలనే రూలు ఉన్నదని అంతకుమంచి అమ్మకూడదని తెలిపారు.

# ద్రోహులను వదిలిపెట్టం

-హిడ్మా మృతికి దుర్గాప్రసాద్ కారణం -విప్లవ పేరిట మావోయిస్టుల లేఖ



**ప్రజాపక్షం/ ఖమ్మం :** విప్లవ ద్రోహులను వదిలిపెట్టేది లేదని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) హెచ్చరించింది. హిడ్మా మృతికి అధికార పార్టీకి చెందిన చర్ల మండల వాసి నల్లపు దుర్గా ప్రసాద్ కారణమని అతనిని వదిలిపెట్టేది లేదని లేఖలో మావోయిస్టులు హెచ్చరించారు. విప్లవ పేరుతో మావోయిస్టులు ఒక లేఖను విడుదల చేశారు. ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను అంత మొందించి వేల ఎకరాల భూమిని మిట్టల్, రుంగ్టా స్టీల్, లాయిడ్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆ లేఖలో ఆరోపించారు. ఇది గిరిజనులు, మావోయిస్టుల సమస్య కాదని దేశ సమస్యగా పరిగణించాలని లేఖలో మావోయిస్టులు కోరారు. ఈ మధ్య కాలంలో మావోయిస్టుల చేతిలో హతమైన కాంట్రాక్టర్ పార్టీని మోసం చేశాడని తప్పు ఒప్పుకున్నాడని అందుకే శిక్షించామన్నారు. హిడ్మాను మరికొందరు సభ్యులను మోసం చేసి మాయ మాటలు చెప్పి ఆసుపత్రికి తీసుకెళ్లిన కాంట్రాక్టర్ ఎవరో తమకు తెలిసిపోయిందని ఆ కాంట్రాక్టర్ వాయిస్ రికార్డు సైతం తమ దగ్గర ఉన్నాయని మావోయిస్టులు లేఖలో వెల్లడించారు. చర్లకు చెందిన నల్లపు దుర్గాప్రసాద్ హిడ్మాను డోకుపాడు మీదుగా కొండవాయి మార్గ మధ్యలో వాహనం ఉంచి ఆంధ్రప్రదేశ్‌కు తీసుకెళ్లి శత్రువులకు అప్పగించాడని అటువంటి దుర్గాప్రసాద్‌ను వదిలిపెట్టబోమన్నారు. ప్రజల కోసం పనిచేసే మావోయిస్టు పార్టీకి ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యావంతులు, జర్నలిస్టులు, పౌర హక్కుల సంఘాలు మద్దతు ఇవ్వాలని మావోయిస్టులు ఆ లేఖలో కోరారు.

# ఫుడ్ పార్క్ అక్రమాలపై విచారణ




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మండలం బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌లో చోటు చేసుకున్న అవినీతి ఆరోపణలపై ప్రజాపక్షంతో పాటు పలు పత్రికల్లో వచ్చిన కథనాలు తీవ్ర చర్చకు దారితీయగా, ప్రభుత్వం స్పందించింది. టీఎస్ఐఐసీ సెక్రటరీ శంశాక్ గోయల్ ఆదేశాల మేరకు సీనియర్ ఇంజినీరింగ్ అధికారి ఎస్ఈఈ నరేందర్ రెడ్డి శుక్రవారం తన బృందంతో ఫుడ్ పార్క్‌ను సందర్శించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఫుడ్ పార్క్‌లో నిర్మించిన రోడ్లు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, వీధి లైట్లు, అమ్మోనియా ప్లాంట్, వాటర్ ట్యాంక్ తదితర మౌలిక సదుపాయాలను సుదీర్ఘంగా పరిశీలించారు. పనుల నాణ్యత, ఖర్చులు, వాస్తవ వినియోగంపై అధికారులు పలు అంశాలను లోతుగా పరిశీలించినట్లు సమాచారం. విచారణ అనంతరం ఎస్ఈఈ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఫుడ్ పార్క్‌లో చేపట్టిన పనులపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని స్పష్టం చేశారు. అవకతవకలు నిర్ధారణైతే చట్టపరమైన చర్యలకు సిఫార్సు చేయడంతో పాటు, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని రికవరీ చేయాలని రికమండ్ చేస్తామని తెలిపారు.ఈ తనిఖీలో డీఈ స్మరత్ చంద్ర కూడా పాల్గొన్నారు. మెగా ఫుడ్ పార్క్‌పై వచ్చిన ఆరోపణలు నిజమైతే భారీ స్థాయిలో చర్యలు తప్పవన్న సంకేతాలు ఈ విచారణతో స్పష్టమవుతున్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది.

# పెద్ద వెంకటాపురం పంచాయతీ అభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా స్ఫూర్తితో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ఆదేశానుసారం పెద్ద వెంకటాపురం గ్రామ పంచాయితీ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ వజ్జ ఉమా అన్నారు. శుక్రవారం పెద్ద వెంకటాపురం గ్రామ పంచాయితీలోని సింగారం గ్రామంలో, బాసవారి గుంపులో వీధిలైట్లు పెట్టించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికైన తరువాత పంచాయితీలో ప్రజ ల సౌకర్యం కోసం వీధి లైట్లు మొట్ట మొదటిగా పెట్టించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమరం రాజేష్, సిపిఐ మండల నాయకులు వజ్జ చిరంజీవి, తాటి నాగేష్, తాటి ఎల్లయ్య, వజ్జ రమేష్, కల్తీ సత్యనారాయణ, పడిగ శ్రీలత, కొమరం కృష్ణ, కండె రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# బీట్ ఆఫీసర్‌పై దుర్భాష

**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి గ్రామానికి చెందిన కలప వ్యాపారిగా పని చేస్తున్న ఆకారపు వెంకటాచారి అతని ట్రాక్టర్ డ్రైవర్ సురేష్‌లపై కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలంలో అటవీ శాఖలో బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ వెంకటేశ్వరారవు తన డ్యూటీలో భాగంగా డిసెంబర్ 27న కిష్టాపురం నుండి ముత్యాలగూడెం మధ్యలో కలప మొద్దులను ట్రాక్టర్‌లో లోడ్ చేస్తుండగా అదే రూట్‌లో వెళుతున్న బీట్ అధికారి వెంకటాచారిని అనుమతులు ఉన్నాయా అని విచారణ చేస్తున్న క్రమంలో బీట్ అధికారిపై వెంకటాచారి అతని డ్రైవర్ దుర్భాషలాడిరని, బీట్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారి ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వైరా మండలంలో 2574 యూరియా బస్తాలు నిల్వ

-రైతులకి ఎలాంటి యూరియా ఇబ్బంది లేదు
-వ్యవసాయ అధికారి నయాన్ మంజుఖాన్





**ప్రజాపక్షం/వైరా:** వైరా మంలంలో 2574 యూరియా బస్తాల నిల్వ ఉందని వైరా మండల వ్యవసాయ అధికారి నయాన్ మజంపఖాన్ తెలిపారు. శుక్రవారం యూరియా నిల్వలు గురించి ప్రజాపక్షం అడుగగా ప్రజాపక్షంతో మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్ మాట్లాడుతూ వైరా మండలంలో యూరియా కొరత లేదని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం యూరియా పెద్ద ఎత్తున సరఫరా చేస్తుందని అన్నారు. మండలంలో గరికపాడు 600, వైరా 323, సిరిపురం 250, గొల్లపూడి600, విప్పలమడక 800 బస్తాలు యూరియా అందుబాటులో ఉందని, ఎక్కడా కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని, గ్రామాల వారీగా రైతులకు ముందుగానే ఒక రోజు కూపన్లు అందజేసి నిల్వ ఉన్న కేంద్రాల్లో యూరియా సరఫరా చేస్తున్నామని ప్రతి రైతుకు ప్రభుత్వం యూరియా సరఫరా చేస్తుందని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మండలంలో యూరియా నిల్వలు గురించి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రతిరోజు వ్యవసాయ అధికారులతో మాట్లాడుఉతన్నారని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగవద్దని సూచనలు చేశారని రైతులు ఆందోళన చెందవద్దని, సరిపడా నిల్వలు యూరియా అందుతుందని తెలిపారు.

# గ్రామాల వారీగా యూరియా పంపిణీ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం పుణ్యపురం, పూసలపాడు, గొల్లెనపాడు, లక్ష్మీ పురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో యూరియా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఉదయం 6గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాల్లో యూరియా కూపన్‌లు రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాని మండల వ్యవసాయ అధికారి , వైరా మండల తహశబుల్దార్ సిహెచ్. సురేష్, ఎంపిడివో బి.సక్రియ, వైరా సబ్‌ఇన్స్‌పెక్టర్ పుప్పాల రామారావు, పవన్‌లు పర్యవేక్షించారు. ఈ రోజు కూపన్స్ ద్వారా మండలంలో 1628 యూరియా బాగ్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సర్పంచ్‌లు యంగలి మరియమ్మ, ఆళ్ళ వెంకట్రావు, నూతి వెంకట్రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు వాసంతి, రాజేష్, కీర్తి, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.